# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



శనివారం 23 నవంబర్ 2024


### రాయచోటి క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు

## రూ.30 కోట్లు మంజూరు

- ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కోరిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**రాయచోటి, నవంబరు 22, ప్రభాతవార్త:**

తీవ్ర అనారోగ్యంతో ఉన్న రోగులకు సమగ్ర సంరక్షణ అందించడానికి రాయచోటిలో క్రిటికల్ కేర్ బ్లాక్(సీసీబీ) ఏర్పాటుకు రూ.30కోట్లు మంజూరు చేయనున్నట్లు ఆరోగ్య శాఖామంత్రి హామీ ఇచ్చారు. భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్రిటికల్ కేర్ బ్లాక్‌ల ఏర్పాటు విధానం ద్వారా తీవ్రమైన కేసులకు చికిత్స అందించే సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్‌ను రవాణా యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కోరారు. క్రిటికల్ అండ్ ట్రామా కేర్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా రోగులకు ప్రత్యేక సంరక్షణ, పర్యవేక్షణ అవసరం కాబట్టి ప్రస్తుత ఐసీయూ సామర్థ్యం సరిపోదని అందువల్ల మెరుగైన పెషెంట్ కేర్ కోసం రాయచోటిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు రూ.30కోట్లు మంజూరు చేయాలని రవాణా శాఖామంత్రి కోరగా ఆరోగ్య శాఖామంత్రిసానుకూలంగా స్పందించి రూ.30కోట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న రవాణా శాఖ మంత్రి

**రాయచోటి, నవంబరు 22, ప్రభాతవార్త:**

ఏపీ శాసనసభ ఫైనాన్షియల్ కమిటీలకు సభ్యులను ఎన్నుకునేందుకై రాష్ట్ర శాసనసభ కమిటీ హాల్లో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కును రాష్ట్ర రవాణా యువజన శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వినియోగించుకున్నారు.



# డ్వాక్రా సంఘాలు బలోపేతం కావాలి





**బద్వేలు , నవంబర్ 22( ప్రభాతవార్త) :**

కలసపాడు మండలం,తెల్లపాడు గ్రామంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తహశీల్దారు కార్యాలయాన్ని పరిశీలించారు. కలసపాడు మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆరాతీశారు. తెల్లపాడు గ్రామ పంచాయతీ దూలంవారిపల్లె గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద లబ్దిపొందిన కొమ్ముల హరి అనే రైతు సాగు చేసిన నిమ్మపంటలను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. ఎకరాకు ఎంత ఆదాయం వస్తుంది, మార్కెట్‌కు ఎలా తీసుకెళుతున్నారు. మీ లాభాలు ఎలా వస్తాయనే అంశాలపై రైతులతో ముచ్చటించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకుంటూ పంటలు సాగుచేసుకుంటూ దిగుబడి పొందేలా నష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదేనని రైతులకు వివరించారు. అనంతరం తెల్లపాడు గ్రామంలోని గ్రామ సచివాలయం తనిఖీ చేపట్టారు. సచివాలయ ఉద్యోగులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు సకాలంలో అందజేయాలని తెలిపారు. రైతు సేవాకేంద్రాన్ని పరిశీలించారు. సెల్ఫ్‌హెల్ప్ గ్రూపు సంఘాలతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుతుందా అని సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి గ్రూపు సభ్యులు అత్యధికంగా రూ.13లక్షలు తీసుకుని లబ్దిపొందామని ఆయనకు వివరించారు. సభ్యులను కలెక్టర్ అభినందించారు. మహిళలకు రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు సూచించారు. అనంతరం మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల తనిఖీ చేపట్టారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల కమిటి సమావేశంలో పాల్గొన్నారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు. వారి మౌలిక వసతులు సకాలంలో అందుతున్నాయా అనే దానిపై ఆరాతీశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమల వుతుందా లేదా అని అడిగి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు భోజనాన్ని ఇష్టంగా తింటున్నారా లేదా అనే దానిపై పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా మెనూ ప్రకారం భోజనం అందించాలని కలెక్టర్ వారిని ఆదేశించారు.

## పట్టణంలో ఆక్రమణల తొలగింపు



**బద్వేలు, నవంబర్ 22( ప్రభాతవార్త) :**

పట్టణంలోని పోరుమామిళ్ల ప్రధాన రహదారిలోని కూరగాయల మార్కెట్ వద్ద నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ముందు ఏర్పాటు చేసిన బంకులను మున్సిపల్ అధికారులు మరియు పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం తొలగించారు. గత రెండు రోజుల క్రితం ఆక్రమణలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్, సీఐలు ఇరువురు ఆక్రమణదారులను స్వచ్ఛందంగా తొలగించాలని హెచ్చరించారు. అయితే ఆక్రమణలు తొలగించకపోవడంతో అధికారులు రంగ ప్రవేశం చేసి అన్నింటిని జేసీబీ సహాయంతో తొలగించారు. దాదాపు 30 బంకులకు పైగా తొలగించివేయడంతో చిరువ్యాపారులు ఆవేదనకు లోనయ్యారు. అయితే మున్సిపల్ కమిషనర్ మాత్రం ఎక్కడ ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు తొలగించినా చర్యలు తప్పవన్నారు.

## వైభవంగా వరసిద్ధివినాయక స్వామి పున:విగ్రహ ప్రతిష్ట





**బద్వేలు అర్బన్, నవంబర్ 22( ప్రభాతవార్త) :**

బద్వేలు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు పరిధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ వరసిద్ది వినాయక స్వామివారి పున:విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనం, మాతృకా పూజ, రుత్విగరణం, అఖండ దీపారాజన నిర్వహించారు. అలాగే సాయంకాలం ప్రదోషకాల పూజ, మృత్యుంగ్రహణం , జలాదివాసం, అగ్నిప్రతిష్ట, ప్రధాన దేవతా నామ మంత్ర హోమం తోపాటు ప్రత్యేక హోమాలను బ్రహ్మశ్రీ సత్యనారాయణస్వామి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ జయసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా కృష్ణ, గనమంతు శివ, పండుగాయల రమణయ్య, ఆడిటర్ గండికోట శివకుమార్, తుమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, గోపాల్‌రెడ్డి, అనిల్, తుమ్మల పెంట సురేష్‌బాబు, సముద్రాల సురేష్ బాబుతో పాటు భక్తులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను నిష్పక్షపాతంగా పరిష్కరించాలి





**వీరబల్లి/సుండుపల్లి నవంబర్ 22, ప్రభాత వార్త:**

వేగం, నాణ్యత, నిష్పక్షపాతం మరియు చట్ట ప్రకారం పిజిఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన వీరబల్లి, సుండుపల్లి మండలాలను సందర్శించారు. ముందుగా సుండుపల్లె మండలం కేంద్రంలోని పాఠశాలలను సందర్శించారు అక్కడ మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు అనంతరం వీరబల్లి మండలాన్ని సందర్శించడం జరిగింది. వీరబల్లి మండలంలో ముందుగా తాటిగుంటపల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాల సమీపంలో ప్రవేట్ పట్టా భూమి సమస్య గురించి పిజిఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. అది ప్రైవేటు భూమి పట్టా అయినందున అన్నదమ్ములు అందరు కలిసి కూర్చొని భాగ పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఇందుకు రెవిన్యూ పరంగా తమ వద్ద ఉన్న రికార్డులను లబ్ధిదారుకు అందజేయాలని తాసిల్దార్ కు కలెక్టర్ సూచించారు. అనంతరం మండల అధికారులతో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మండలంలోని వివిధ సమస్యలపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎంఓ, పిజిఆర్ఎస్ దరఖాస్తులు, విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్, హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ఇండ్ల నిర్మాణ ప్రగతి, ఎన్సిపిఐ లో బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ అంశాలలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు, డిటీలు, వీఆర్వోలు, గ్రామ మరియు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏపీఎంలు, ఇతర మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించామన్నారు. ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారన్నారు. ఆయా అంశాలలో ప్రగతి బాగానే ఉందని ఆయన అధికారులకు అభినందించారు. లక్ష్యాలలో మరింత మెరుగైన సాధనకు కృషి చేయాలని తెలిపారన్నారు.

**సీఎంఓ, పి జి ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం:**

ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి సూచించిన విధంగా ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా, నాణ్యతగా చట్ట ప్రకారం, నిష్పక్షపాతంగా పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం మరియు పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదులపై అదే రోజు లేదా మరుసటి రోజు క్షేత్రస్థాయిలో అర్జీదారులను కలిసి ఖచ్చితమైన విచారణ చేసి పిటిషనర్ తో విఆర్ఓ, ఆర్ఐ, తాసిల్దారు తప్పనిసరిగా మాట్లాడి ఏదైనా అంశంలో నోటీస్ ఇవ్వాల్సి ఉంటే చట్టప్రకారం నోటీసు ఇచ్చి గడువు దాటిన వెంటనే దాని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రెవిన్యూ సర్వీసులు ఒక్కటి కూడా బియాండ్ ఎస్ఎల్ఏ పరిధి దాటరాదన్నారు. చుక్కల భూములు, ఇనాం భూములు, ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ పరిశీలన వేగంగా, పారదర్శకంగా పక్కాగా విచారణ చేసి పరిష్కరించాలన్నారు. ఏదైనా తిరస్కరిస్తే అందుకు సంబంధించి సరైన కారణాలు పేర్కొనాలన్నారు. ఏదైనా భూముల సర్వే కొరకు దరఖాస్తులు అందితే... ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, పోరంబోకు తదితరాలకు ఉచితంగా సర్వే చేయాలన్నారు. పట్టా భూములు, ప్రైవేట్ భూములకు సంబంధించి ఎఫ్ లైన్ దరఖాస్తు ఫీజు కట్టించి నిర్ణీత కాల పరిధిలోగా సర్వే పూర్తి చేయాలన్నారు.

**అపార్ ఐడి కొరకు నోటరీ అడగవద్దు:**

విద్యార్థుల అపార్ ఐడి జనరేషన్ ను వందశాతం పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం విద్యార్థుల ఆధార్ నెంబరు, ఆధార్ నందలి పుట్టిన తేదీ, స్కూల్ రికార్డులో ఉన్న పుట్టిన తేదీ మ్యాచ్ అయితే అపార్ ఐడి జనరేట్ అవుతుందన్నారు. వీఆర్వో మరియు పంచాయతీ సెక్రెటరీ వారి పరిధిలోని ప్రతి కళాశాల, మరియు పాఠశాల తప్పనిసరిగా సందర్శించాలన్నారు. ఎంతమందికి ఐడి జనరేట్ అయింది, ఎంత మందికి ఐడి లేదో వివరాలు తెలుసుకొని, ఎవరికైనా డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేకపోతే... అలాంటివారికి స్వీయ ధ్రువీకరణ పత్రం మరియు స్కూల్ రికార్డును అనుసరించి పంచాయతీ సెక్రటరీలు లేట్ బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. ఒకవేళ రికార్డు లేకపోతే నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్ ఇచ్చి, వాళ్ల చేత లేట్ బర్త్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేయించాలన్నారు. వీఆర్వోలు లేట్ బర్త్ సర్టిఫికెట్ జారీ కొరకు నోటరీని అడగవద్దని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. ఎవరైనా నోటరీ అడిగినట్లు తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెచ్ఎంలు, ఎంఈఓలు పంచాయతీ సెక్రెటరీ వీఆర్వో తాసిల్దార్లు, ఎంపీడీఓలతో పూర్తిగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

**పటిష్టంగా హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి**

హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ లో ప్రగతి బాగానే ఉందన్నారు. బిఎల్, ఎల్ఎల్, ఆర్ఎల్, ఆర్సి వారీగా ఇళ్ల ప్రగతిని సమీక్షించారు. ప్రతివారం స్టేజి వారీగా ప్రగతి సాధించాలన్నారు. గృహ నిర్మాణ ప్రగతి పై రెండు రోజులకు ఒకసారి ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షించాలని ఎంపీడీవోకు సూచించారు. ఇల్లు నిర్మించుకోవడంలో ఎవరికైనా ఆర్థిక సమస్య ఉంటే.. మహిళా సంఘాలలో వారికి రుణాలు ఇప్పించాలన్నారు. ఒకవేళ ఇప్పటికే రుణం పొంది ఉంటే అర్హత మేరకు మరలా రుణం ఇప్పించేందుకు కృషి చేయాలన్నారు. ఇండ్లన్నింటిని త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. ఎవరైనా లబ్ధిదారుకు ఇదివరకే ఇండ్లు ఉండి మరలా స్థలం పొంది ఇల్లు కట్టకుండా ఉంటే పంచాయతీ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏపిఎం, వీఆర్వో క్షేత్రస్థాయిలో తగు విచారణ చేసి సరైన ఆధారాలతో నివేదిక సమర్పించిన పిదప సదరు పట్టాను రద్దు చేయాలని తాసిల్దార్ కు సూచించారు. ఇళ్ల నిర్మాణానికి సిమెంటు, స్టీల్ సమస్య లేదని.. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని సూచించారు. బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింకేజీ నూటికి నూరు శాతం తప్పనిసరిగా పూర్తిచేయాలని ఆదేశించారు.

## విజయ బేకరి యజమానికి రూ.5వేలు జరిమానా

: చెడిపోయిన కేక్‌ను అమ్మినందుకు అపరాధరుసుము

**బద్వేలు , నవంబర్ 22( ప్రభాతవార్త) :**

పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న విజయ బేకరిలో చెడిపోయిన కేకులు అమ్మినందుకు గాను యజమానికి మున్సిపల్ అధికారులు రూ.5వేలు జరిమానా విధించారు. శుక్రవారం మధ్యాహ్నం ఒక వ్యక్తి బేకరిలో కేకును తీసుకుని ఇంటికి వెళ్లి తినేందుకు చూడగా దుర్వాసన రావడంతో ఈ విషయాన్ని స్వీట్స్ బేకరిలో పనిచేస్తున్నవారిని ప్రశ్నించాడు. కుళ్లిపోయిన, దుర్వాసన వెదజల్లే కేకును అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారా అని వారితో వాదన చేసి ఆ వ్యక్తి మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే మున్సిపల్ అధికారులు బేకరిని సందర్శించి కేకులను పరిశీలించగా దుర్వాసనరావడంతో రూ.5వేలు జరిమానా విధించారు.

## డి అపార్ అప్‌డేట్ సర్వే వంద శాతం పూర్తి చేయండి

**తంబళ్లపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో విద్యార్థుల పూర్తి డేటా సేకరణలో భాగంగా చేపట్టిన అపార్ అప్‌డేట్ వంద శాతం పూర్తి చేయాలని డీఎల్‌డీవో అమర్‌నాథ్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన తంబళ్లపల్లె, కన్నెమడుగు సచివాలయాలను సందర్శించి ఆధార్ సెంటర్ వెరిఫికేషన్‌పై ఆరా తీశారు. అదే విధంగా ఎంపీపీ అకౌంట్లు చేయించడంలో సచివాలయ సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాల నిర్మాణాలు వేగవంతం చేయాలని లబ్ధిదారులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. సచివాలయాల పరిధిలోని గ్రామాలలో సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మౌలిక వసతులు కల్పనతో పాటు ప్రభుత్వ పథకాల అమలులో ప్రజలతో మమేకమై పథకాలు అందడానికి సహకరించాలన్నారు. విధి నిర్వహణలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఆయన వెంట ఏవో థామస్ రాజా, ఈవోఆర్డీ దిలీప్‌కుమార్‌నాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రచందనం కేసులో ముద్దాయికి జైలుశిక్ష ,జరిమానా



**బద్వేలు , నవంబర్ 22( ప్రభాతవార్త) :**

బద్వేలు అటవి పరిదిలోని లోతువంబీటు పరిధిలో బద్వేలు అటవిశాఖాధికారి వినిత్‌కుమార్‌కు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా దుంగలను రవాణా చేస్తున్న సిద్దవటం మండలం, వెంకటాయపల్లె గ్రామనికి చెందిన ఆటోడ్రైవర్ వీర భాస్కర్‌ను అదుపులోకి తీసుకున్నారు.126 కేజీల బరువున్న .5 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు తిరుపతి ఎర్రచందనం కోర్టులో ముద్దాయిని హాజరు పరచగా 5 సంవత్సరాల కఠినకారాగార జైలు శిక్ష మరియు రూ.6లక్షల జరిమానా జడ్జి విధించినట్లు తెలిపారు.జరిమానా కట్టని యెడల మరో 6 నెలల జైలు శిక్ష అధనంగా ఉంటుందన్నారు.ఈ కేసులో చాక చక్యంగా వ్యవహరించిన అటవి సిబ్బంది వినీత్‌కుమార్, డిఎఫ్‌ఓదివాకర్, స్వామి వివేకానంద, బద్వేలు రేంజ్ అధికారి నయీమ్ ఆలీ, అటవి సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**పీలేరు, నవంబరు 22 ప్రభాతవార్తః**



రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అని పీలేరు సీఐ యుగంధర్ అన్నారు. శుక్రవారం పీలేరు సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ లెఫ్ట్‌నెంట్ అధికారి వెంకటరామయ్య ఆధ్వర్యంలో 76వ ఎన్‌సీసీ వారోత్సవాలు సందర్బంగా ఎన్‌సీసీ విద్యార్థులచే రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇక్కడ పాల్గొన్న సీఐ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన విద్యార్థి ప్రతి మూడు నెలలకు ఓసారి రక్తదానం చేయవచ్చునన్నారు. తద్వార రక్తనిధి కేంద్రాలలో రక్తం నిల్వల కొరత లేకుండా ఉంటుందన్నారు. విద్యార్థులచే సేకరించిన రక్తాన్ని అత్యవసర సమయాల్లో బాధితులకు వినియోగించి సార్ధకత చేకూర్చాలని సీఐ రక్తనిధి కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ఈసందర్భంగా 46 మంది ఎన్‌సీసీ విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేశారు.వీరిని సీఐ ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శివానందరెడ్డి, పీలేరు, మదనపల్లె ప్రభుత్వాసుపత్రుల రక్తనిధి కేంద్ర నిర్వాహకులు మునాఫ్, సునీత, ఉమాశంకర్, అమరావతి, కళాశాల అధ్యాపక బందం పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతులతో సుస్థిర ఆదాయం

**పీలేరు, నవంబరు 22 ప్రభాతవార్తః**



వ్యవసాయంలో మేలైన పద్దతిలో సుస్థిర ఆదాయం పొందే అవకాశం ఉంటుందని జిల్లా వనరుల కేంద్ర ఏడీఏ అశోక్‌కుమార్ అన్నారు. శుక్రవారం పీలేరు మండలం బెస్తపల్లెలోని రైతు సేవా కేంద్రంలో పీలేరు, కేవి.పల్లె మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ 2024-2025, 2025-26 సంవత్సరానికి ఎకరా వరికి రూ.126 , వేరుసెనగ రూ.96లు ప్రీమియం చెల్లిస్తే పంటల బీమా వర్తిస్తుందన్నారు. కేవికే శాస్త్రవేత్త పీరుసాహెబ్ మాట్లాడుతూ రబీ వేరుసెనగలో ఆశించే ముడ్డకుళ్లు, కాండం కుళ్లు, వైరస్ తెగుళ్లు, వేరుతెగుళ్ల నివారణ, విత్తనశుద్ధి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రబీలో టీపీటీసీ 29 రకం అలసంద సాగుచేస్తే ఆశించిన దిగుబడి వస్తుందన్నారు. వరిలో కాండం తొలిచేపురువు, ఆకుముడత పురుగు, దోమ నివారణ చర్యలపై , కందిలో వెర్రితెగులు, మారుకా మచ్చల పురుగు సెనగపుచ్చపురుగు, కందిఈగ నివారచణ చర్యలపై అవగాహన కల్పించారు. కొబ్బరిలో సర్పిలాకార తెల్లదోమ, మిరపలో తామర పురుగు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పీలేరు ఏడీఏ వై.వి. రమణరావు, ఏఓలు రమాదేవి, శ్రావణి, కరుణాకర్‌రెడ్డి, ఏఈఓలు రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ భవనంపై మాజీ సీఎం

**సిద్దవటం, నవంబరు 22, ప్రభాతవార్త:**

మండలంలోని వంతాటిపల్లి గ్రామం ప్రభుత్వ పాత గ్రామ సచివాలయంపై మాజీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటం తొలగింపఉలో జాప్యం చేయడంపై మండల పరిధిలో చర్చనీయంగా మారింది. మండల యంత్రాంగం వైసీపీ ప్రభుత్వంపై ఇంకా మత్తు వదలనట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ఫణి రాజకుమారిని వివరణ కోరగా ఫొటో ఉన్న విషయం మా దృష్టికి రాలేదని విచారించి వెంటనే తొలగిస్తామన్నారు.



## ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు తొలగింపు



సిద్దవటం, నవంబరు 22, ప్రభాతవార్త:
మండలంలోని కడప-చెన్నై రహదారి కనుమలోపల్లి వద్ద రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరికబోర్డులు తొలగించి ప్రభుత్వ భూమి చదును చేసిన రెవెన్యూ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడలేదని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. కనుమలోపల్లి గ్రామం రెవెన్యూ పొలం సర్వే నెంబరు 70/3లో 70 సెంట్లు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా హెచ్చరిక బోర్డులు రెవెన్యూ సిబ్బంది ఏర్పాటు చేశారు. కొంత మంది భూ కబ్జాదారులు ఆ స్థలంలో జేసీబీ యంత్రాలతో చదును చేసి రెవెన్యూ సిబ్బంది అమర్చిన హెచ్చరిక బోర్డు తొలగించారు. అధికారులు తక్షణమే తొలగించిన హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత వాసులు తెలియజేశారు. మండల ఇన్‌ఛార్జి తహసీల్దారు మాధవిలతను వివరణ కోరగా తొలగించిన హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామని సర్వే నెంబర్ 70/3 నందు ఎటువంటి పనులు చేయకూడదని అది ప్రభుత్వ స్థలమని ఆమె తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ



సిద్దవటం, నవంబరు 22, ప్రభాతవార్త:
మండలంలో సిద్దవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాధవరం ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జోనల్ మలేరియా అధికారి లక్ష్మీనారాయణ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను, ల్యాబ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని సీజనల్ వ్యాధుల వలన వచ్చే మలేరియా, టైఫాయిడ్ జ్వరాలపై అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు పాటించేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ త్యాగరాజు, మలేరియా అధికారి మనోరమ, సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు, డా.ప్రకాష్, శివకుమార్, ఎంపీహెచ్‌వోలు నిత్య పూజయ్య తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే టీడీపీ లక్ష్యం



రాయచోటి, నవంబరు 22, ప్రభాతవార్త:
కార్యకర్తల సంక్షేమమే తెదేపా లక్ష్యమని టీడీపీ యువ నాయకులు డా.లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి టీడీపీ కార్యాలయంలో రాయచోటి అర్బన్‌కు సంబంధించిన అన్ని వార్డుల టీడీపీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలకు సభ్యత్వ నమోదు శిక్షణా కార్యక్రమంలో వేగవంతం చేయాలని వారికి దిశా నిర్దేశం చేశారు. రాయచోటి నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో మొదటి వరుసలోకి రావాలంటే సమన్వయంతో పని చేసి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి అధిష్టానంలో గౌరవం దక్కుతుందన్నారు. రూ.వంద చెల్లించి సభ్యత్వం తతీసుకున్న వారికి గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా రూ.5లక్షలు పెంచారన్నారు. మరణించిన వ్యక్తి అంత్యక్రియలకు రూ.10వేలు అందించడం జరుగుతుందన్నారు. ఈ విషయాలను ప్రతి ఒక్కరూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు యొక్క ఉపయోగాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలపై 26న జరిగే కలెక్టరేట్ ర్యాలీ, సభలను జయప్రదం చేయండి

జమ్మలమడుగు, నవంబరు 22, ప్రభాతవార్త:



కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సంకిన ప్రభుత్వం అయినా తమ విధానాల్లో మార్పు లేదని స్పష్టంగా ప్రకటించింది. ఎనీఏలో భాగస్వామిగా ఉన్న తెదేపా, జనసేన ప్రభుత్వాలు రాష్ట్రంలో అదే విధంగా అమలు చేస్తున్నాయి. దేశ వ్యాప్తంగా 500 జిల్లాల్లో ఈ నిరసన వెల్లువ సాగుతోందని సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శి దాసరి విజయ్, ఏసుదాస్ స్థానిక స్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సర్వ సంపదలు సృష్టించేది కార్మికులు, ప్రజలకు తిండి పెట్టేది రైతాంగం, కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి వ్యతిరేకమన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కానీ ట్రైనింగ్ గౌరవిద్దాం లాంటి పేరుతో కార్మికులను అత్యంత దోపిడీ చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26న జరిగే ర్యాలీ, సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో జాంబవంతుని మొదటి విగ్రహ ప్రతిష్ట

జమ్మలమడుగు, నవంబరు 22, ప్రభాతవార్త:
జమ్మలమడుగు నియోజకవర్గంలోని ధర్మాపురం గ్రామం వద్ద ఉన్న శివుని ఆలయం ప్రాంగణంలో 3 అడుగుల జాంబవంతుని విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది. జాంబవంతుడు బ్రహ్మ ఆవులించగా పుట్టిన భల్లూక రాజు అని కృత యుగం నుంచి ద్వాపర యుగం వరకు జాంబవంతుని ప్రస్తావన ఉందని క్షీర సాగర మదనం సమయంలోనూ వామనావతారం సమయంలోనూ జాంబవంతుడు ఉన్నాడు. ఏపీలో మొదటి జాంబవంతుని విగ్రహ ప్రతిష్ట ఇక్కడ చేయడం చాలా సంతోషంగా ఉందని విగ్రహ దాత కె.పి.హరి రాయల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జమ్మలమడుగు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. కేపీ హరీంద్రద్ర సొంత నిధులతో సుమారు రూ.2లక్షల రూపాయలతో జాంబవంతుని విగ్రహ ప్రతిష్ట ఇక్కడ జరిగిందన్నారు. శుక్రవారం కలిశ స్థాపన మహా పూర్ణాహుతి జాంబవంతుని విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగిందని అలాగే అన్న ప్రసాదాలు నిర్వహించామని అర్చకులు భరత్ కుమార్ శాస్త్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి శివాలయం ధర్మకర్తలు, ధర్మాపురం గ్రామ ప్రజలు, జమ్మలమడుగు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కడప ఏఆర్ డీఎస్పీగా కె.శ్రీనివాసరావు

కడప క్రైం, నవంబరు 22, ప్రభాతవార్త:
రాష్ట్ర వ్యాప్తంగా ఏఆర్ విభాగంలో వివిధ కేటగిరిలలో పనిచేస్తున్న 29 మంది ఏఆర్ డీఎస్పీలను బదిలీ చేస్తూ రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమల రావు ఉత్తర్వులను ఈనెల 21న జారీ చేశారు. ఈ క్రమంలో కడప ఏఆర్ డీఎస్పీగా పనిచేస్తున్న మురళీధర్‌ను జెన్‌కోకు బదిలీ చేశారు. జెన్‌కోలో పనిచేస్తున్న కొల్లూరు శ్రీనివాసరావును కడప ఏఆర్ డీఎస్పీగా నియమితులయ్యారు.

## ప్రశ్నించే గొంతు మాత్రమే కాదు.. సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి ఎమ్మెల్సీ భూమిరెడ్డి

పులివెందుల, నవంబరు 22, ప్రభాతవార్త :
పులివెందుల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నియోజకవర్గ సమస్యలను శాసనమండలిలో ప్రశ్నించడమే కాక వాటి పరిష్కారం కోసం పోరాడే శక్తి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అని తెదేపా కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి అన్నారు. శుక్రవారం పులివెందులలోని తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో మరమ్మతులకు రూ.కోటి నిదులు తీసుకురావడం, పులివెందుల నియోజకవర్గంలోని మెడికల్ కళాశాల త్వరితగతిన పూర్తి చేసి వచ్చే ఏడాదికల్లా ప్రారంభించేందుకు చర్యలు తసీఉకోవాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం.. ప్రారంభిస్తామని మంత్రి చెప్పడం అదే విధంగా వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగిస్తే రైతులు వ్యవసాయం చేయలేరని.. కాబట్టి రైతుల మోటర్లకు మీటర్లు బిగించకూడదని సభ దృష్టికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి తీసుకువెళ్లగా మంత్రి స్పందించి మోటర్లు బిగించే ప్రసక్తే లేదని చెప్పారన్నారు. కడప జిల్లాలోని కొన్ని మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలని కలెక్టరు ప్రతిపాదనలు పంపినా కూడా కరవు మండలాలుగా ప్రకటించలేదని, వాటి గురించి పున:పరిశీలించాలని, అదే విధంగా గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వారి హక్కుగా వారికి రావల్సిన పూర్తి జీతాలు వారికి వచ్చేలా సభ ద్వారా మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇటు వంటి కార్మికుల కష్టాలకు తగిన జీతం ఇవ్వడం వలన వారి జీవన ప్రమాణాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని, దీని ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయి కాబట్టి కార్మికుల శ్రమను దోచుకుంటున్నటువంటి కాంట్రాక్టర్ల చర్యల మీద చర్యలు తీసుకుని వారికి పూర్తి జీతాలు వచ్చే విధంగా మంత్రి చెప్పడం, రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఆనందం వ్యక్తం చేశారన్నారు. ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనమండలిలో వివరించడం, అదే విధంగా చక్రాయపేట మండలం కాలేటివాగు ప్రాజెక్టుకు నీళ్ల వస్తే పులివెందుల నియోజకవర్గం సమస్యశ్యామలం అవుతుందని, గాలేరు-నగరి సుజల స్రవంతి నుండి హంద్రీనీవా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, భూముల రీ సర్వే పేరుతో రైతులు చాలా ఇబ్బందులకు గురవుతు న్నారని తెలిపారన్నారు. అదే విధంగా ఫ్రీహోల్డ్ భూముల అవినీతి గురించి సమగ్ర విచారణ జరపాలని, అన్నమయ్య జిల్లాలో పేదల భూములను పెత్తందారులు ఆక్రమించారని, సరైన లబ్ధిదారులను గుర్తించి వారి భూములను వారికి ఇచ్చే



విధంగా మంత్రుల దృష్టికి ఎమ్మెల్సీ తీసుకువెళ్లారన్నారు. పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి బాటలో ప్రయాణింపచేసేలా పులివెందుల నియోజకవర్గ సమస్యలపైన శాసన మండలిలో భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి మాట్లా డడం, నిధులను తీసుకురావడంతో పులివెందుల ప్రజానీకం హర్షం వ్యక్తంచేస్తోందన్నారు. రాజకీ యాలకు అతీతంగా ప్రోటోకాల్ విషయంలో అందరికీ సమానంగా వర్తించాలని మాట్లాడడం, రాజకీయ హుందాతనానికి నిదర్శనమని తెదేపా కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ యువత అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, రోటరీపురం రఫి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



కలికిరి, నవంబరు 22, ప్రభాతవార్త:
సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డా.కావ్యగంధ అన్నారు. 104 సేవలలో భాగంగా డా.కావ్యగంధ పర్యవేక్షణలో హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్ రఫీ కాలానుగున వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇటీవల వర్షాలు కురవడం వల్ల వాతావరణ మార్పులు వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు. ఇంటి పరిసరాలు, వ్యక్తగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్‌లలో క్లోరినేషన్ పంచాయతీ వారి సహాయంతో చేయించిన నీటినే తాగాలన్నారు. నీళ్ల విరోచనాలకు అన్ని గ్రామాల్లో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు నిల్వ ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ముజీబ్, ఏఎన్ఎం పార్వతి, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మ్యాపింగ్ కార్యక్రమాలను తనిఖీ



కలికిరి, నవంబరు 22, ప్రభాతవార్త:
అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి మేజర్ పంచాయతీలో స్వర్ణ పంచాయతీ యాప్‌లో హౌస్ హోల్డ్ మ్యాపింగ్ డిజిటలైజేషన్ ఆన్‌లైన్ కార్యక్రమాన్ని కలికిరి ఈవోపీఆర్డీ మహ్మద్ రియాజుద్దీన్ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు పరిశీలించారు. ఇదిలా ఉండగా ఇటీవల డీపీవో బాలకృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి కలికిరి మేజర్ పంచాయతీలో స్వర్ణ పంచాయతీ హౌస్ హోల్డ్ మ్యాపింగ్ డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా కలికిరి మేజర్ పంచాయతీ ఈవో జి.అశోక్ ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలోని అన్ని సచివాలయాల డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఈవోపీఆర్డీ మహ్మద్ రియాజుద్దీన్ తనిఖీ చేసి హౌస్‌హోల్డ్ కార్యక్రమాలను స్వర్ణ పంచాయతీ యాప్‌లో డిజిటలైజేషన్ ఆన్‌లైన్ పక్కాగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో అశోక్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తాం

బద్వేలుఅర్బన్ , నవంబర్ 22( ప్రభాతవార్త) :
బద్వేలు మండలంలోని పలు గ్రామాలలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం. కుళాయప్ప శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా అగ్రహారం ఫీడర్ కింద వచ్చే సబ్‌స్టేషన్, గుంతపల్లె సబ్ స్టేషన్ కింద ఉన్న గ్రామాలకు మరియు పాయలకుంట ఫీడర్ శ్రీనివాసపురం,పీపీకుంట సబ్‌స్టేషన్ల క్రింద గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.పట్టణంలోని బైపాస్ రోడ్డులో బిగిస్తున్న టవర్ల పనుల కారణంగా ఈ అంతరాయం కలుగుతుందని ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును అడ్డుకుంటాం

వాల్మీకిపురం, నవంబరు 22 ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ బిల్లును అడ్డుకుంటామని రాష్ట్ర మాలమహానాడు అధికార ప్రతినిధి వీరభద్రయ్య అన్నారు. ఈమేరకు శుక్రవారం మండల మాలమహానాడు అధ్యక్షులు రెడ్డిరామ్ ఆధ్వర్యంలో వాల్మీకిపురం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాలల ఆత్మ అభిమానం దెబ్బతినేవిధంగా రాజీవ్ రంజన్ మిశ్రా నేతత్వంలో ఏర్పాటైన కమిషన్‌రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారిగా పర్యటించనుందని ఆయన చెప్పారు. ఈసందర్భంగా మాలమహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా ఎక్కడికక్కడ మెమోరాండంలు సమర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మార్పీయస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మాలల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## 25న మాజీ ముఖ్యమంత్రి రాక

పీలేరు, నవంబరు 22 ప్రభాతవార్త:



మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఈనెల 25న స్వగ్రామం కలికిరికి రానున్నారని వ్యక్తిగత కార్యదర్శి కష్ణప్ప శుక్రవాం తెలిపారు. సోమవారం మధ్యాహ్నం బెంగుళూరు విమానాశ్రయానికి చేరుకుని అక్కడినుంచి మదనపల్లె మీదుగా కలికిరి భారతీయ జనతాపార్టీ కార్యాలయానికి సాయంత్రం చేరుకుంటారు. 26వ తేదీ మంగళవారం స్థానిక పార్టీ నాయకులు అభిమానులు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.

## వాలంటీర్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

జమ్మలమడుగు, నవంబరు 22, ప్రభాతవార్త:



ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు వాలంటీర్లకు అధికారంలోకి వస్తే రూ.10వేలు ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం జమ్మలమడుగులో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ప్రసంగించారు. శాసన మండలిలో మండలి సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి వాలంటీర్లు లేరని చెప్పడం సరైంది కాదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వెంటనే అందరిని విధుఉల్లోకి తీసుకొని చంద్రబాబు మాట నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. లేని పక్షంలో వాలంటీర్లతో కలిసి పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. సమావేశంలో పట్టణ నాయకులు సురేంద్ర, ఇసాక్ పాల్గొన్నారు.

## మామిడి పంట పూత సమయంలో ఉద్యాన వన అధికారుల సూచనలు పాటించాలి

సిద్దవటం, నవంబరు 22, ప్రభాతవార్త:



మామిడి పంట పూత సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానవన శాఖాధికారి జయభరత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని టక్కోలు, మాచుపల్లి, లింగంపల్లి, కడపాయపల్లి గ్రామాల పరిధిలో మామిడి రైతులకు పూత సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మామిడిలో ఒకేసారి పూత రావడం కోసం డిసెంబరు, నవంబరు మాసాల్లో పిచికారి చేయాల్సిన మందులు, తదితర వాటిని వివరించారు. మామిడిలో అధిక దిగుబడుల కోసం ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందన్నారు. అలాగే కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు గురించి వివరించారు. అలాగే డ్రిప్ పరికరాలు రాయితీపై ఇవ్వడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం మండలం రైతులు, ఆర్ఎస్‌కే సిబ్బంది వంశీ, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

పీలేరు, నవంబరు 22 ప్రభాతవార్త:



రోడ్డు భద్రత నియమాలు పాటించండని పీలేరు ఎంవీఐ విజయకుమారి పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం పీలేరు-చిత్తూరు మార్గంలోని ఎంజేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో రోడ్డుభద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అర్హులైన విద్యార్థులు విధిగా డ్రైవింగ్ లైసెన్సు పొంది నియమాలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలు చేరుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై బాలకష్ణ మాట్లాడుతూ లైసెన్సులు, హెల్మెట్‌లు లేకుండా నిబంధనలకు విరుద్దంగా వాహనాలు నడుపుతూ, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే చట్టరీత్యా కేసులు నమోదుచేస్తామని స్పష్టం చేశారు. నియమనిబంధనలు పాటించి క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని వాహనదారులకు ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో యోగా గురువు పీవీఎస్ లక్ష్మీ, ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దోమలతో జాగ్రత్త....

పీలేరు, నవంబరు 22 ప్రభాతవార్త:



చలికాలంలో విజంభించే దోమలకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం తలపుల పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో చెరుకువారిపల్లెలో డ్రై డే- ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలని దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, మెదడు వాపు, బోధకాలు తదితర వ్యాధుల నుంచి రక్షణ పొందాలని ప్రజలకు సూచించారు. దోమల వ్యాప్తికి మూలకారణం అయిన నీటి నిల్వలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. దోమల సంతాన ఉత్పత్తి ప్రదేశాలను గుర్తించి వాటి లార్వా సమూలంగా నాశనం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ఛలో మాల విజయవంతం చేయండి

పీలేరు, నవంబరు 22 ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ధర్మ యుద్దం పేరుతో తలపెట్టిన హలో మాల-ఛలో పలమనేరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాలమహానాడు రాయలసీమ జిల్లాల కన్వీనర్ సరిముడుగు సుభాష్ శుక్రవారం పిలుపునిచ్చారు. ఈమేరకు పీలేరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని వర్గీకరణను కొట్టివేసిన సుప్రీం కోర్టు నేడు ఇదే వర్గీకరణకు అనుకూలంగా తీర్పును ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకమని ఆయన అన్నారు. దీనికి వ్యతిరేకంగా మాలల ధర్మయుద్ధ పోరాటం తలపెట్టామని ఈకార్యక్రమానికి శనివారం పలమనేరులో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు తల్లి దండ్రులు అనుబంధ సంఘాల నాయకులు తరలివచ్చి మాలల ధర్మయుద్ధ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ధరణీకుమార్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి జయంతి సందర్భంగా అన్నదానం

పులివెందుల రూరల్, నవంబరు 22, ప్రభాతవార్త :
పుట్టపర్తి సత్యసాయి జయంతిని పురస్కరించుకుని పులివెందులలోని సత్యసాయి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం నుండి భారీ సంఖ్యలో అన్నదానం చేశారు. పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, నూర్‌బాషా సంఘం రాష్ట్ర నాయకులు రసూల్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పురపాలిక పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. శనివారం సత్యసాయి జయంతి సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు రథోత్సవం, కళాకారులచే కోలాట ప్రదర్శన ఉంటుందని వివరించారు. భక్తులు పాల్గొనాలని వారు కోరారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



వేంపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త :
తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేంపల్లె రాజారెడ్డి కాలనీలో ఫ్రైడే.. డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. నీరు నిల్వలున్న ప్రాంతాల్లో అబేట్ పిచికారి చేసి ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్‌యూనిట్ అధికారి సిద్ధయ్య మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపూతలు సేకరించి వారానికి మూడుసార్లు ల్యాబ్‌కు అందించాలన్నారు. ఎవరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికిత్స అందించి సమీపంలోని ప్రజలకు రక్తపరీక్షలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరత్నం, ఎంపీహెచ్‌ఈవో బాబాఫక్రుద్దీన్, ఎంఎల్‌హెచ్‌పి శంకరమ్మ, ఆరోగ్య కార్యకర్త శిరీష, ఆశ కార్యకర్త తులసి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయండి



పులివెందుల రూరల్, నవంబరు 22, ప్రభాతవార్త :
పులివెందుల పట్టణ పరిధిలోని మెగా లేఔట్‌లో నిర్మిస్తున్న గృహాలను వేగవంతంగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు రాజారత్నం అన్నారు. శుక్రవారం మెగా లేఔట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ డీఈ రమణారెడ్డి, డీఈసీ ఏజన్సీ ప్రతినిధి శ్రీనివాస్‌లను అడిగి క్షేత్రస్థాయిలో, ఆన్‌లైన్‌లో ఇళ్ల నిర్మాణ దశలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమీషనరు రాముడు, హౌసింగ్ సిబ్బంది, వార్డు ఎనిమిటి కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించి బిల్లులు పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రామసూరారెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలన భేష్

: ప్రముఖ న్యాయవాది పివిఎన్. ప్రసాద్

బద్వేలు అర్బన్, నవంబర్ 22 (ప్రభాతవార్త)



కూటమి ప్రభుత్వం ఏర్పాటై శుక్రవారం నాటికి 150 రోజులు. పూర్తి అయినం సందర్భంగా ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు చేపట్టిన చేపడుతున్న ప్రభుత్వ విధానాలు ఎంతో బాగున్నాయని బద్వేల్ కు చెందిన ప్రముఖ న్యాయవాది పివిఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. న్యాయశాఖ మంత్రి ఫరూక్ ప్రవేశపెట్టిన తీర్మానంపై ముఖ్యమంత్రి చూపిస్తున్న చొరవను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజాగలం నందు చెప్పిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే లాండ్ టైటిల్ యాక్ట్ రద్దు పై సంతకం చేశారన్నారు. శుక్రవారం అసెంబ్లీ లో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయుటకు న్యాయ శాఖ మంత్రి ఫరూక్ తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా మన ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు చొరవతో శాసన సభ్యుల అంగీకారంతో మరీ ముఖ్యముగా రాయలసీమ కొనసీమ సభ్యుల అంగీకారంతో కర్నూలు నందు హైకోర్టు బెంచి ఏర్పాటు చేయటకు అంగీకరించి నందుకు న్యాయవాదుల తరపున మరియు ప్రజలు తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాటి శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారము కర్నూలు నందు రాజదాని గాని, హైకోర్టు గాని ఏర్పాటు చేయుటకు తీర్మానం అయినది కాని కర్నూలు నందు రాజధాని ఏర్పాటు చేసినా అది మూనాళ్ళ ముచ్చటగా ఉంటుందన్నారు. రాయల సీమలో హైకోర్టు ఏర్పాటు చేయుటకు న్యాయ్యవాదులు అనేక పోరాటాలు చేశారనీ, గత ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు రాజదానిగా. ఏర్పాటు చేస్తామని వారి రాజకీయ స్వలాభం కోసం మళ్ళి పెట్టారన్నారు. రాజదాని మరియు హైకోర్టు ఒకే చోట ఉండడం ఉత్తమమని ప్రజలకు న్యాయస్థానాలు అందుబాటులో ఉంచి త్వరితగతిన న్యాయం పొందుటకు వీలుంటుంద న్నారు. రాజలసీమ వాసుల కలను నెరవేరుస్తూ కర్నూలు నందు హైకోర్టు బెంచి ఏర్పాటు చేయట అభినందననీయమన్నారు. రాష్ట అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతర గా ఇష్టపడుతున్న కుటుంబ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

## పాస్ బుక్ పోయినది

నంద్యాల సుబ్బరాయుడు తండ్రి ఎంటిక లయ్య చిన్న సుబ్బన్న తుమ్మలూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం వైఎస్ఆర్ కడప జిల్లా ఏపీ, ఖాతా నెంబరు: 273 సర్వే నెంబరు: 296/7 ఈ భూమికి గల పట్టాదారు పాస్ పుస్తకము ఇంటి నుండి పెండ్లిమర్రి పోతుండగా దారి మధ్యలో పోయినది దొరికిన వారు పై అడ్రస్‌కు తెలియజేయగలరు

## సర్టిఫికెట్ పోయినది

పాలెం గౌతం తండ్రి పాలెం వెంకటరాముడు, వీరపునాయన పల్లె, వీరపునాయన పల్లె (మం)వైఎస్ఆర్ కడప జిల్లా, ఏ.పీ., నా పదో తరగతి ఒరిజినల్ మార్క్ లిస్ట్ పోయినది రిజిస్టర్ నెంబర్: 1822128153 వీరపునాయని పల్లె నుండి ఎర్రగుంట్ల మార్గమధ్యంలో పోతుండగా నా సర్టిఫికెట్ పోయినది దొరికిన వారు పై అడ్రస్ కు తెలియజేయగలరు.

# ప్రొద్దుటూరు మున్సిపాలిటీ అవినీతిమయం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 22, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘంలో మున్సిపల్ సర్వేయర్ కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేస్తూ నకిలీ చలానాలు జారీచేసి మున్సిపాలిటీని అవినీతిమయం చేశారని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తాను అధికారంలోకి రాగానే ప్రొద్దుటూరు లో అవినీతి రహిత పాలన అందిస్తానని ప్రగల్భాలు పలికిన వరద మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వరద అధికారంలోకి రాగానే పలు ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి జరగదని ప్రమాణాలు కూడా చేయించారని, కానీ ప్రొద్దుటూరు లో అవినీతి తగ్గకపోగా, పెరిగిందని విమర్శించారు. మున్సిపల్ కార్యాలయంలో సర్వేయర్ గా పని చేసే కిషోర్ అనే ఉద్యోగి రామేశ్వరానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ బాల మునిరెడ్డి సర్వే కోసం సంప్రదించగా నగదు అడిగారని, ఈ విషయాన్ని బాల మునిరెడ్డి తన దృష్టికి తీసుకుని రాగా తాను పుర సేవ కేంద్రంలో సంప్రదించగా, వారు ఈ నెలలో కేవలం సర్వే కోసం రెండు చలనాలు వచ్చినట్లు తెలిపితే విషయాన్ని కమిషనర్ మల్లికార్జున దృష్టికి తీసికొని వెళ్లగా ఆ ఉద్యోగి కమిషనర్ సంతకాన్ని సైతం ఫోర్జరీ చేసినట్లు, నకిలీ రసీదులు సృష్టించారని తెలిపినట్లు వివరించారు. కేవలం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఇటువంటి




సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి చెందిన డీలర్లు యథేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారని, వారితో కూడ ఎమ్మెల్యే ప్రమాణం చేయించ గలరా అని ప్రశ్నించారు. అదే విధంగా ఎగ్జిబిషన్ లో కూడా గెజిట్‌ను ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయాలు జరిపారని, కానీ మున్సిపాలిటీకి ఇంకా దాదాపు 40 లక్షల రూపాయలు చెల్లించాల్సి వుందని వివరించారు. ఎగ్జిబిషన్లో ప్రజలను దోపిడీ చేస్తూ సుమారు నాలుగు కోట్లు దండుకున్నారని ఆరోపించారు. కావున ఎమ్మెల్యే ఇకనైనా ఇలాంటి ప్రమాణాలు చేయించడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ద్వార్శల గురునాథ రెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి వార్షికోత్సవంలో ముక్క వరలక్ష్మి

రైల్వే కోడూరు నవంబర్ 22 ప్రభాత వార్త.



పట్టణంలోని కొత్త కోడూరు గంగమ్మ తల్లి ఆలయ నాలుగోవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో టిడిపి ఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముక్క వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని అప్పుడే మనిషికి ప్రశాంతత దైవభక్తి అలబడుతుందని ఆమె అన్నారు. నాలుగోవ వార్షికోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆమె అన్నారు.అనంతరం కొత్తకోడూరు గ్రామస్తులు ముక్క వరలక్ష్మిని పూలమాలలతో,శాలువులతో ఘనంగా సాన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వీధి విక్రయదారులకు రుణాలు మంజూరు

యర్రగుంట్ల నవంబర్ 22 ప్రభాతవార్త



నగర పంచాయతీ నందు స్వానిధి భీ స్వాభీమన్ భీ పక్వాడో కార్యక్రమం శుక్రవారం స్టేట్ బ్యాంకు నందు 18 మంది వీధి విక్రయాదారులకు ఒక్కొక్కరికి 50వేల రూపాయల చొప్పున రుణం మంజూరు చేశామని బ్యాంకు మేనేజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ మేనేజర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ఎస్ బి ఐ పాయ్ మరియు అటల్ పెన్షన్ యోజన బీమా పథకాల గురించి తెలపడం జరిగినది. అలాగే స్వయం సిద్ధ పథకం ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఏదైనా వ్యాపారం చేస్తున్నట్లయితే యూనిట్ ను బట్టి లక్ష రూపాయల నుండి ఐదు లక్షల వరకు రుణాలు మంజూరు చేయబడతాయని తెలియజేశారు. అలాగే ఇంటర్నెట్ బ్యాంకింగ్, క్యూఆర్ కోడ్ ద్వారా పేమెంట్ ఎలా చేయాలి అలాగే డిజిటల్ ట్రాన్సాక్షన్ గురించి క్లుప్తంగా తెలియజేశారు. ఈ కార్యకరమంలో వీధివిక్రయదారులు, మెప్మా సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో అగ్రి ల్యాబ్

కమలాపురం, నవంబరు 22, ప్రభాతవార్త:




కమలాపురం అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో వైఎస్ఆర్ జిల్లా మరియు అన్నమయ్య జిల్లాలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్ వ్యవసాయ అధికారులకు మరియు వ్యవసాయ విస్తరణాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు విత్తనాలు మరియు ఎరువుల పరీక్షలను ఉచితంగా చేయించుకోవచ్చని తెలియజేశారు. పరీక్షల ద్వారా నాణ్యమైన విత్తనాలు ఎరువులు రైతులు పంటలకు వినియోగించుకోవాలని తెలిపారు. తాడిపత్రి ల్యాబ్ ఏవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ల్యాబ్‌లో ప్రస్తుతం ఉన్న సమస్యలకు వాటి పరిష్కారాలు తెలిపి సిబ్బందిని ల్యాబ్‌లో చేయు పరీక్షలలో నిష్ణాతులు అయ్యేలా శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కమలాపురం ఏడీఏ ఏవీ నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడులు సాధించడానికి విత్తనాలు మరియు ఎరువులు నాణ్యత పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కడప మరియు అన్నమయ్య జిల్లాల్లో అగ్రి ల్యాబ్‌లో పనిచేస్తున్న వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## తెదేపా సభ్యత్వ నమోదు

కమలాపురం, నవంబరు 22, ప్రభాతవార్త:



ప్రతి కార్యకర్త తెదేపా సభ్యత్వ నమోదు చేసుకోవాలని కమలాపురం నియోజకవర్గ తెదేపా ప్రచార కార్యదర్శి దాది రామయ్య పేర్కొన్నారు. కమలాపురం నగర పంచాయతీ పరిధి పుట్లంపల్లె 1వ వార్డు ఎస్టీ కాలనీలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాది రామయ్య మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు ప్రారంభించామన్నారు. నమోదు వల్ల ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ బాబాఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు అధ్యాపకురాళ్లకు మెమోలు జారీ

కమలాపురం, నవంబరు 22, ప్రభాతవార్త:

కమలాపురం నగర పంచాయతీలో డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గత 2 రోజులుగా జరుగుతున్న పరిణామాలకు సంబంధించి బాధ్యులైన ఇద్దరు అధ్యాపకులకు మెమోలు జారీ చేసినట్లు ప్రిన్సిపల్ తులశమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఇద్దరు అధ్యాపకురాళ్లకు మెమోలు జారీ చేశామని విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నానని, ఉన్నతాధికారుల నిర్ణయాలకు అనుగుణంగా నడుచుకుంటానని ఆమె తెలిపారు.

## శ్రీవారినగర్‌లో పదిరోజులుగా ఫైబర్‌నెట్ కట్

### నెట్ వినియోగదారుల ఇబ్బందులు కోకొళ్లలు

మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అనపగుట్ట వద్ద ఉన్న శ్రీవారినగర్‌లో ఏపి ఫైబర్‌నెట్ మూగబోయింది. దీంతో ఆ ప్రాంతంలోని ఫైబర్‌నెట్ తీసుకొన్న టీవి కనెక్షన్ దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫైబర్‌నెట్ ఏజెన్సీ నెట్ నిర్వాహకులు నిర్లక్ష్యం వల్ల పలువురు నెట్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫైబర్‌నెట్‌కు సంబంధించి సకాలంలో రీచార్జ్ పేమెంటు చెల్లించినా ఏజెన్సీ నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో నెట్ కనెక్షన్లు రావడం లేదు. పట్టణానికి మూల ప్రాంతంగా ఉన్న శ్రీవారినగర్‌లో పలువురు ఫైబర్‌నెట్ వినియోగదారులు ప్రతినెల ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఈవిషయమై రోజు ఏజెన్సీ నిర్వాహకులకు ఫోన్‌ద్వారా, స్వయంగా కార్యాలయానికి వెళ్ళి విన్నవించుకొన్నా ప్రయోజనం లేకుండా పోతోంది. ఇకనైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు ఏపి ఫైబర్ నెట్ నిర్వాహకులపై చర్యలు తీసుకొని కనెక్షన్ల వినియోగదారులకు న్యాయం చేయాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## నేటి నుంచి ఉర్దూ కవి సమ్మేళనం

మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

పట్టణంలోని బెంగుళూరు బస్టాండు బడేమకాన్ దర్గా ఆవరణంలో శనివారం రాత్రి నుంచి అఖిల భారత ఉర్దూ కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ముషాయిదా కమిటీ కన్వీనర్ పఠాన్ మహమ్మద్‌ఖాన్, కార్యదర్శి ఖమర్ అమీనియా దర్గా ముతవల్లి మకాన్‌దార్‌సయ్యద్ హసీంలు తెలిపారు. శుక్రవారం దర్గా ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కవి సమ్మేళనానికి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్య అతిధిగా హాజరువుతారన్నారు. అలాగే వివిధ రాష్టాల నుంచి ఉర్దూ కవులు ఈ కవి సమ్మేళనాల్లో పాల్గొంటారన్నారు. మహమ్మద్ ప్రవక్త హజరత్ మహమ్మద్ జీవితంపై నాత్‌ఏషరీఫ్, మతసామరస్యం, దేశభక్తిపై కవితా గానం చేస్తారని తెలిపారు. ఈ కవి సమ్మేళానికి ఉర్దూభాషాభిమానులు, సాహితీవేత్తలు హాజరు కావాలని కోరారు.

## రాష్ట్ర స్థాయిలో ముదివేడు విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, నవంబర్ 22 ప్రభాతవార్త :


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రాష్ట్ర స్థాయి టెన్నీకాయిట్ పోటీల్లో ముదివేడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఈనెల 9.10తేదీల్లో ఏలూరుజిల్లా చింతలపూడిలో జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా తరపున పాల్గొన్న ముదివేడు ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీల్లో విద్యార్థులు గురుహర్ష, సఫియా, సనా, యశశ్వని, నందినిలకు సర్టిఫికెట్లు అందజేశారు. పాఠశాల కమిటీ ఛైర్మెన్ బావాజాన్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాక్షించారు.

## జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్‌పై సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కురబలకోట, నవంబర్ 22 ప్రభాతవార్త :

మదనపల్లె టమోటా జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ కోసం ధరఖాస్తు ప్రక్రియపై మిట్స్‌కళాశాలలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి,యువరాజ్ అడ్వాయిజర్ తులసీరామ్ నాయుడు అసోసియేషన్ డీన్ డాక్టర్ శివయ్య, వ్యవసాయ నిపుణులు వైద్య ప్రకృతిదారులు, ముఖ్య కార్యనిర్వాహకులు, ఎన్‌జిఓ నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లె టమోటాకు ప్రపంచ గుర్తింపు కోసం ఈ ప్రాంతంలో పండించే టమోటాలకు గౌరవనీయమైన లేబుల్‌ను కలిగి ఉందన్నారు. ఇతర రకాల నుంచి వేరుచేసి మార్కెట్ ప్రయోజనాన్ని కల్పిస్తుందని వారు తెలిపారు. ఈ ప్రాంతంయొక్క వ్యవసాయ ఆర్థికాన్ని పెంచుతోందని, రైతుల ప్రయోజనాలను కాపాడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ పద్దతులను నిర్ధారించడం లక్ష్యంగా ముందుకు వెళ్ళేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. సవాళ్ళను పరిష్కరించడంలో అదునాతన సాంకేతిక వినూత్నపరిష్కారాల సమస్యలను ఇందులో హైలెట్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో టమోటా గ్రోవర్స్ అసోసియేషన్ ఎన్. వినాయకరెడ్డి, ఏపిఎంఎస్‌డైరెక్టర్లు, ఏపి విభాగాదిపతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో డ్రైనేజి వ్యవస్థ మెరుగు : సర్పంచ్

కురబలకోట, నవంబర్ 22 ప్రభాతవార్త :



పారిశుద్ధ్యం మెరుగుకోసం గ్రామాల్లో డ్రైనేజి వ్యవస్థను చేపట్టినట్లు అంగళ్ళు గ్రామసర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. అంగళ్ళు గ్రామ పంచాయితీ జనరల్ ఫండ్స్, ఆర్ధికసంఘం గ్రాంట్లు కింద సుమారు రూ.60 లక్షల వ్యయంతో మురికికాలువ నిర్మాణాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామ పంచాయితీ పరిధిలో పోరెడ్డి వారిపల్లె అంగళ్ళు, ఇందిరాపురం, ఆర్‌అండ్‌బి కాలనీ, మొలకవారిపల్లె, తుమ్మచెట్లపల్లె తదితర గ్రామాల్లో మురికికాలువల నిర్మాణాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కాలువల నిర్మాణాలు పూర్తి అయిన వెంటనే వీధుల్లో సిసి రోడ్లు నిర్మాణాలు చేపడుతామని తెలిపారు.

## బెల్లం ఊట ధ్వంసం

పులివెందుల, నవంబరు 22, ప్రభాతవార్త ః

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె పరిసరాల్లో కాలువగట్టున నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి సదరు బెల్లంఊట సొంతదారుడైన రాగిరి మల్లికార్జున అనే వ్యక్తిని అరెస్టుచేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి తెలిపారు. పులివెందుల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్కడైనా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా తమ దృష్టికి తేవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సీఐ విశ్వనాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం హర్షణీయం

లక్కిరెడ్డిపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త



రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం పట్ల లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రామప్రసాద్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో చాలా వెనకబడినటువంటి రాయలసీమ ప్రాతంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం వలన సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా న్యాయ సమస్యలు త్వరతగిన పరిష్కరించుకొని ప్రజలు సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. మన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెనుకబడినటువంటి అన్నమయ్య జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని అందులో భాగంగా రాయచోటికి ఎన్.సి.సి. యూనిట్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపారని ఎన్.సి.సి.యూనిట్ ఏర్పాటు వలన యువతలో నైతిక విలువలు క్రమశిక్షణతో కూడిన జీవన విధానం మెరుగుపుతాయిని, నైపుణ్యాలు పెరుగుతాయని, క్రీడలు వలనవిద్యార్థులు మానసికంగానూ, శారీరకంగాను దృఢంగా తయారవుతారని విద్యార్థులు నైపుణ్యం పొందుతారని, విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించి యువత రానున్న రోజుల్లో దేశాభివృద్ధికి ద్రోహదపడుతారని పేర్కొన్నారు.

## రహదారి నియమాలను పాటిస్తే రక్షణ

రాజంపేట అర్బన్ ,నవంబర్ 22 ప్రభాతవార్త




విద్యార్థులు రహదారి నియమాలను పాటిస్తే ప్రమాదాలు జరగవని రాజంపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి .వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజంపేటలో రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమము కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ ప్రాణం చానా విలువైనదని ప్రతి ఒక్కరూ రహదారిపై వాహనాలను నడిపేటప్పుడు రహదారి నియమాలను పాటించాలనికోరారు. అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని విద్యార్థులకు తెలియజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు సెల్ ఫోన్లను వినియోగించకూడదన్నారు.. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. వెంకట నరసయ్య మాట్లాడుతూ ముందు పోయే వాహనాలను క్రాస్ చేసే సందర్భంలో ఎదురుగా వస్తున్న వాహనాలు కూడా గమనించాలన్నారు. అలాగే ప్రతి వాహనంలో పరిమితికి మించి వెళ్లకూడదన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎన్ చంద్రమోహన్, మేజర్ విజయభాస్కర్ రవీంద్రబాబు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు



సుండుపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త:

మండలంలోని చెరుకువాండ్ల పల్లి లో శుక్రవారం మాజీ సర్పంచ్ రాజగోపాల్ ద్వారా 250 సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. అలాగే శనివారం కూడా జరుగనని కావున అందరూ సహకరించాలని తెలియజేసారు. టి డి పి సభ్యత్వము తీసుకొంటే భవిష్యత్తులో చాలా ప్రయోజనం ఉందని తెలియజేసారు.

## అంగన్‌వాడీ సెంటర్ల సిడిపిఓ తనిఖీ

పుల్లంపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:



మండలంలో అంగన్‌వాడీ సెంటర్లను పుల్లంపేట మండల సెక్టార్‌లో రైల్వేకోడూరు సిడిపిఓ సౌభాగ్యమ్మ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొండ్లోపల్లి, కొమ్మనవారిపల్లి. కె.రాచపల్లి, యువి అగ్రహారం, కుమారునిపల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ సెంటర్లల్లో ఆమె తనిఖీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేస్తూ ఆ సెంటర్లల్లో పిల్లల హాజరు శాతాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం పిల్లలకిచ్చే పౌష్టికాహారాన్ని ఆమె పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అమెతో పాటు ఎసిడిఓ సరళాదేవి, సూపర్‌వైజర్ నిర్మలాదేవి తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని సెంటర్ల ఆయాలు, టీచర్లు పనితీరును అమె మెచ్చుకోవడం జరిగింది.

## ఎస్సారైటీలో వన్‌డే వర్క్ షాప్



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 22, ప్రభాతవార్త :

సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం బి.టెక్ ఫస్ట్ ఇయర్ సిఎస్ఈ విద్యార్థులకు హెఓడి వై. సుబ్బారెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో "పైథాన్ ప్రోగ్రామ్మింగ్"పై ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ రామసుబ్బారెడ్డి పైథాన్ పై కెరీర్ అవకాశాలు, వెబ్ డెవలప్మెంట్, డేటా సైన్స్ మరియు మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్, గేమ్ డెవలప్మెంట్ వంటి పైథాన్ అప్లికేషన్స్ లను గురించి వివరించారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెట్ వీర కళ్యాణ్ రెడ్డి విద్యార్థులు వర్కుషాప్ లోని విషయాలను అవగాహన చేసుకొని భవిష్యత్తులో వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెవోడీలు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## చిన్నారికి గోపీకృష్ణ ప్రదీప్ రెడ్డి ఆర్థిక సహాయం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 22, ప్రభాతవార్త



కంటి సమస్యతో బాధపడుతున్న చిన్నారి మెరుగైన చికిత్సకై గోపీకృష్ణ ప్రదీప్ రెడ్డి శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని బేడ బుడగ జంగం కాలనీలో ఒక ఐదు సంవత్సరాల చిన్న పిల్లవాడు కంటి సమస్యతో బాధపడుతున్నాడని తెలుసుకొని కడప జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీ అయినటువంటి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి వారి కుమారుడు అయినటువంటి కోనేటి కేయూ రెడ్డి చేతుల మీదుగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సి.రవిశంకర్, మైనార్టీ మోర్చా నాయకులు దస్తగిరి, మరియు బేడ బుడగ జంగం నాయకుడు కొండయ్య పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

కాశినాయన, నవంబర్ 22 (ప్రభాతవార్త):

కాశినాయన మండలం కొట్టాలపల్లె గ్రామ సమీపంలోనీ ఓ పొలంలో విద్యుత్ షాక్‌తో ఓ గేదె మృతి చెందింది. అక్కంపేట గ్రామం మురుకోటి చెన్నారెడ్డికి చెందిన గేదెగా గుర్తించారు. పొలం వద్ద ట్రాన్స్ ఫార్మర్ అతి తక్కువ ఎత్తులో ఉండటం కారణంగానే ఈ విషాదం చోటు చేసుకున్నట్లు యజమాని తెలిపారు. ఈ గేదె విలువ సుమారు రూ.40.000/ ఉంటుందని కావున ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని కోరారు .

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి నాయకులు



ముద్దనూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:

ముద్దనూరు, కొండాపురం మండలాలకు సంబంధించి బిజెపి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ముద్దనూరు బిజెపి మండల నాయకుడు కటిక మధుసూదన్ రెడ్డి గృహము శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి, కొండాపురం బిజెపి ఇన్చార్జి శివ నారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి క్రియాశీలక సభ్యత్వాలు చేయాలని ప్రతి బిజెపి కార్యకర్తకు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను చేరవేయాలని తెలిపారు. కొండాపురం బిజెపి ఇన్చార్జి శివ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రం, దేశం బాగుపడాలంటే బిజెపితోనే సాధ్యమవుతుందని కార్యకర్తలకు తెలిపారు. ప్రతి ఒక కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీకాంతమ్మ, బొందలకుంట ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య, బిజెపి మండల అధ్యక్షుడు సురేంద్రనాథ్ రెడ్డి, ఆరేటి పల్లె వెంకటేష్ యాదవ్, కాటమయ్య, నాగిరెడ్డి, ఓబులేసు, సుబ్బారాయుడు, నాగరాజు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాథలకు దుప్పట్లు పంపిణీ

ముద్దనూరు,నవంబర్ 22,ప్రభాతవార్త:



పట్టణంలోని రైల్వే స్టేషన్ లో ఉన్న అనాథలకు, యాచకులకు గురువారం అర్ధరాత్రి వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఆకలి, చలి మనిషిని కృంగదీస్తాయన్నారు. చలిని నుంచి అనాథలను కాపాడేందుకు దాతల సహకారంతో ప్రతి ఏటా చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్రీనివాస రెడ్డి, నరసింహా, విజయ్, సురేష్, పెద్ది రెడ్డి, రాజా రెడ్డి, రామన్నాథ్‌లు పాల్గొన్నారు.

## రాజంపేట మాజీ కౌన్సిలర్ సుబ్బరామిరెడ్డి మృతి

రాజంపేట అర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

రాజంపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మన్నూరుకు చెందిన, న్యాయవాది కటారు సుబ్బరామిరెడ్డి(68) శుక్రవారం హైదరాబాదులో గుండెపోటుతో మృతి చెందారు. వైద్య పరీక్షల కోసం ఆయన హైదరాబాదుకు కొద్దిరోజుల క్రితం వెళ్ళారు. టిఫిన్ చేస్తున్న సందర్భంగా పోర పోవడంతో ఆయన గుండెపోటు వచ్చి చనిపోయినట్లు సమాచారం. వివాదాలకు దూరంగా ఆయన వైసీపీలో ఉన్నారు. గత కొంతకాలంగా క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారు. సుబ్బరామిరెడ్డి మరణం పట్ల రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి, ఎంఎల్‌ఏ అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు కూండ్ల వెంకటరమణారెడ్డి, దొంక సూరి, సనిశెట్టి నవీన్ కుమార్, కోఆప్షన్ సభ్యుడు రాము యాదవ్ ,బిల్లా నరేష్‌కుమార్, సంతాపం వ్యక్తం చేశారు.

## ఎస్సీ హాస్టల్ వార్డెన్ బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

ముద్దనూరు,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:



పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహమునందు రాయలసీమ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కార్యదర్శి జగన్ హాస్టల్ వార్డెన్ మనోహర్‌ను బెదిరించారని డబ్బులు డిమాండ్ చేశారని గురువారం ముద్దనూరు సిఐ దస్తగిరికి హాస్టల్ వార్డెన్ మనోహర్ ఫిర్యాదు చేశారు. సిఐ తెలిపిన వివరాల మేరకు మంగళవారం నాడు ఎస్సీ బాలల వసతి గృహమునందు రాయలసీమ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కార్యదర్శి జగన్ పిల్లలకు సరైన భోజనం మెనూ ప్రకారమే ఇస్తున్నారా లేదా పిల్లలు 75 మంది ఉండగా ఇప్పుడు 20మంది ఉన్నారే మీరు అన్ని సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని హాస్టల్ వార్డెన్ మనోహర్ తో వాగ్వివాదం చేశారు.అన్ని సక్రమంగా ఉన్నాయని వార్డెన్ తెలపగా మాకు అన్నీ తెలుసు డబ్బులు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. నేను ఇవ్వకపోవడంతో బాలుల ఉన్నత పాఠశాలకు వెళ్లి ఇక్కడ కూడా పిల్లలకు పెట్టే భోజనం మెనూ ప్రకారం లేదంటూ టీచర్లతో కూడా గొడవకు దిగారు. మీ కథ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మీరు ఉద్యోగం ఎలా చేస్తారో చూస్తానని బెదిరింపులకు పాల్పడ్డారు. హాస్టల్ వార్డెన్ మనోహర్ ఫిర్యాదు మేరకు శుక్రవారం విచారించి కేసు నమోదు చేసి జమ్మలమడుగు కోర్టుకు తరలించినట్లు సిఐ తెలిపారు.

## జగనన్న కాలనీలో ఎర్రచందనం స్వాధీనం

ముద్దనూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:



పట్టణంలోని జమ్మలమడుగు వెళ్లే రహదారి యందు జగనన్న కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో తిరుపతి జిల్లాకు చెందిన టాస్క్‌ఫోర్స్ అధికారులు 32 ఎర్రచందనం దుంగలు స్వాధీనపరచుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. వివరాల్లోకి వెళితే తిరుపతి జిల్లాలో టాస్క్‌ఫోర్స్ అధికారులకు ఎర్రచందనం రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో అనుమానాస్పదంగా కొందరి వ్యక్తులు అదుపులోకి తీసుకొని వారిని విచారించగా ముద్దనూరు పట్టణములోని జగనన్న కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఒక గదిలో డంప్ చేసుకుని రవాణా చేస్తున్నట్లు వారి విచారణలో వెల్లడయిందనీ, ఇందులో భాగంగా ముద్దనూరు జగనన్న కాలనీకి టాస్క్ ఫోర్స్ అధికారులు వచ్చి 32 ఎర్రచందనం దుంగలు స్వాధీనపరచుకొని విచారణ చేస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలియగానే ముద్దనూరు ఫారెస్ట్ రేంజర్ అశోక్ కుమార్ యాదవ్ జగనన్న కాలనీలోని గృహాన్ని పరిశీలించగా అక్కడ మద్యం బాటిళ్లు బిర్యాని ప్యాకెట్లు ఇంటి చుట్టుపక్కల అంతా కనిపించకుండా జాగ్రత్త పరిచారని, ఎర్రచందనం దుంగలు ఎలా ఇక్కడికి వచ్చాయో ఈ విషయం పైన విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

మదనపల్లెక్రైం, నవంబర్ 22 ప్రభాతవార్త :



బైకులో అక్రమంగా నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టుచేసినట్లు ఎక్సైజ్ సీఐ భీమలింగ తెలిపారు. మదనపల్లె మండలం, మాలేపాడు క్రాస్ వద్ద శుక్రవారం ఎక్సైజ్ ఎస్ఐలు, సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా, నారమాకుల తండాకు చెందిన రవినాయక్ బైకులో 190 లీటర్ల నాటుసారా ఉన్నట్లు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్దన్నా సారాయిని ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్న తెలిపారు. రవి నాయక్ పై కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నామన్నారు.

# జిల్లాలో 30950 హెక్టార్లలో రైతులకు బిందు, తుంపర సేద్యం పరికరాలు



రాజంపేట అర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో బిందు, తుంపర సేద్యం పరికరాలను రైతులకు 30 వేల 950 ఎకరాలలో విస్తీర్ణంలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించినట్లు జిల్లా సూక్ష్మ నీటి పారుదల శాఖ అధికారిని వై లక్ష్మీపసన్న తెలిపారు. రైతులకు పూర్తి సబ్సిడీతో పాటు 90 శాతం సబ్సిడీ ద్వారా పరికరాలను అందజేస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం రాజంపేట డివిజన్ రైతు సేవా కేంద్ర సిబ్బందికి,యం.ఐ.కంపెనీ క్షేత్ర స్థాయి సిబ్బందికి బిందు, తుంపర సేద్య పరికరాల రిజిస్ట్రేషన్, ప్రాథమిక సర్వేలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాజంపేట మండలం ఆకేపాడు రైతు సేవా కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిందు తుంపరసేద్య పరికరాలు అవసరం వున్న ప్రతి రైతుకు సూక్ష్మ నీటి పరికరాలు అందించాలని ప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంనకు అన్నమయ్య జిల్లాకు సూక్ష్మ నీటి సేద్య పరికరాల పంపిణీ 30950 హెక్టార్లలో అమలు లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. అందులో ఇప్పటి వరకు 28,950 హెక్టార్లకు ఆన్లైన్ లో నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 5445 హెక్టార్లకు జిల్లా పాలనాధికారి ఆమోదంతో మంజూరు ఉత్తర్వులు ఇచ్చినట్లు చెప్పారు. రాజంపేట డివిజన్లో 2500 హెక్టార్ల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1757 మంది రైతులు 1921 హెక్టార్లకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఐదు ఎకరాల్లోపు భూమి ఉన్న సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం రాయితీ, ఐదు నుంచి పది ఎకరాల్లో భూములు ఉన్న రైతులకు 70 శాతం రాయితీ తో బిందు సేద్య పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే గ్రామ ఉద్యాన, వ్యవసాయ, పట్టుపరిశ్రమ సహాయకులు, యం.పి.ఈ.ఓలు అందరూ గ్రామ పరిధిలో బిందు సేద్య పరికరాల కొరకు నమోదు చేసుకున్న రైతుల పొలాలను త్వరగతిన సందర్శించి ప్రాథమిక సర్వేలు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఆదేవిధంగా ప్రాథమిక సర్వే పూర్తి అయిన వెంటనే రైతులకు పరికరాలు అందనా విలువ తెలియచేసి రైతు వాటా చెల్లించేలా పర్యవేక్షించాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీ సిబ్బందిని ఆదేశించారు. బిందు, తుంపర సేద్య పరికరాలు కావాల్సిన రైతులు సమీప రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఉద్యాన అధికారి జి.సురేష్ బాబు, యం.ఐ.డి.సి. చంద్ర, యం.ఐ. ఇంజనీర్ గురుప్రసాద్, యం.ఐ.ఏ.ఓ నజీర్, రాజంపేట నందలూరు, పెనగలూరు రైతు సేవ కేంద్రాల సిబ్బంది, ఇతర కంపనీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యాన డిగ్రీ పట్టా విద్యార్థులకు బంగారు బాట

రైల్వేకోడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని డాక్టర్ వైయస్సార్ ఉద్యాన కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని అత్యంత వైభవ పేతంగా కళాశాల డీన్ పిటి శ్రీనివాస్,.ఎస్ యు వి ప్రొఫెసర్ ఆర్ వి సురేష్ కుమార్ ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు గురించి మాట్లాడారు.శుక్రవారం వైయస్సార్ ఉద్యాన కళాశాల ఆవరణమునందు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ 2024 విద్య సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలను ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పలు సూచనలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వి ఎస్ సి అగ్రికల్చర్ డిగ్రీ కోర్స్ పూర్తిచేసిన పట్టాతో బయటకు వెళితే నేడు అన్ని రకాల పోటీ పరీక్షలతోపాటు ప్రైవేటు,గవర్నమెంట్ శాఖలలో ఎన్నో రకాల ఉద్యోగాలకు అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు.చాలామంది ఉద్యాన పట్టా కేవలం డిగ్రీ కాగితపు ముక్క అనుకుంటారని కానీ పట్టాతో బయటకు వెళితే ప్రపంచవ్యాప్తంగా ఎన్నో రంగాలలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అప్పుడు అందరికీ అర్థమవుతుందని అన్నారు.




అలరించిన విద్యార్థుల నృత్యాలు

అనంతరాజుపేటలో హార్టికల్చర్ కళాశాల ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు చక్కటి నృత్యాలతో చూపరులను ఆకట్టుకునేటే విధంగా నృత్యాలను చేశారు. ముఖ్యంగా విద్యార్థులు విద్య తో పాటు పలు రకాల సాంస్కృతిక విభాగాలలో నైపుణ్యత సంపాదించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాలకు చెందిన ప్రొఫెసర్లు సైంటిస్టులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

బద్వేలు, నవంబర్ 22( ప్రభాతవార్త) :

పట్టణంలోని ఎస్సీ బాలుర వసతిగృహం-2లో ఉన్న విద్యార్థులకు బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. గత మూడు రోజుల క్రితం జిల్లా బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో విద్యార్థులతో మాట్లాడగా చలికి దుప్పట్లు లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పడంతో శుక్రవారం బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొమ్మన సుబ్బరాయుడు మాట్లాడుతూ వసతిగృహాలలోని విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వసతిగృహాలలోని విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించి వారికి ఎలాంటి లోటు లేకుండా చేయడం జరుగుతుందని ఇలాంటి సమయంలో విద్య తప్ప వేరే ఆలోచన ఉండకుండా మంచి విద్యా





బోధనల పట్ల శ్రద్ధ చూపి అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలన్నారు. బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాబోయే రోజులలో అనేక సౌకర్యాలు విద్యార్థులకు కల్పిస్తామని తెలిపారు. అలాగే జరగబోయే 10వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేస్తానని పట్టుదలతో చదవాలని వారికి సూచనలు ఇచ్చారు. అనంతరం వసతిగృహం అధికారి హరిక్రిష్ణ ఫౌండేషన్ అధ్యక్షులు బొమ్మన సుబ్బరాయుడును ఘనంగా సత్కరించా రు. విద్యార్థులు కూడా పెద్దలమాటలు విని విద్య పట్ల శ్రద్ధ చూపుతామని దుప్పట్లు పంపిణీ చేసినందుకు విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. వీరితోపాటు వసతిగృహం అధికారి సుభాష్, ఫౌండేషన్ సభ్యులు శేఖర్ రాయల్, కాలువ నాగరాజు, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న ఉద్యోగాలను తొలగించడం అన్యాయం



ఓబులవారిపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త:

వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి అర్హులైన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామని ఉన్న ఉద్యోగాలను మంగంపేట ఏపీఎండీసీలో తొలగించడం తీవ్ర అన్యాయమని విమర్శించారు. వీలైతే కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులు అదనంగా ఉద్యోగాలు నిరుద్యోగులకు వారు పార్టీ కోసం కష్టపడిన వారికి కల్పించాలే కానీ ఉన్న ఉద్యోగులను తొలగించడం వారి ప ఒట్టకొట్టడమేనని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. 46 ఉద్యోగాలు తొలగించే యువజనలో కోటాను ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై సీపీఓను వివరణ కోరగా రాష్ట్ర ప్రభుత్వం పై అధికారుల ఆదేశాల మేరకు మాకు జాబితా వస్తుందని ఆయన వివరించారు.

# ప్రత్యేక సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించాలి



చాపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త:

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తెలిపారు. శుక్రవారం మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. ఈ సంధర్భంగా పాఠశాల తరగతి గదులలో విద్యార్థులకు సౌకర్యాల గురించి, బోధన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు పాఠ్య ప్రణాళికలను పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి పాఠశాల విద్యను ఒక సాధనంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 వంశీకృష్ణ, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధిలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

దువ్వూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఏపీడీ వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను అలాగే అభివృద్ధి పనులకు సంబంధించిన బోర్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలోని జాబ్ కార్డుల ప్రక్షాలన జరుగుతుందన్నారు. జాబ్‌కార్డులలో ఎవరైనా చనిపోయి ఉంటే వారి పేర్లు తొలగించడం అలాగే విదేశాలకు వెళ్లిపోయిన వారి పేర్లను తొలగిస్తున్నాం అన్నారు. ముఖ్యంగా జబ్‌కార్డుల పైనే దృష్టి ఉంచామన్నారు. మండలానికి 25గోశాలలు మంజూరు అయ్యాయని వీటిని త్వరలో పూర్తి చేయాలన్నారు. దువ్వూరు మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా 2కోట్ల 50లక్షల రూపాయల మేర సిమెంట్ రోడ్ల పనులు జరుగుతున్నాయని వాటికి సంబంధించిన బిల్లులు కూడ త్వరగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు.అలాగే ఉపాధి హామీ పథకంలో 100రోజులు పనిచేసిన వారికి ఉన్నతి సర్వే అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని వంద రోజులు పనిచేసిన వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేశామని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గోకులాలు, పంట కాలువలు, సీసీ రోడ్లు, పారం పనులు వంటి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. అలాగే దువ్వూరు మండలంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై పలు ఆరోపణలు ఉన్నాయని వాటిని కూడ త్వరలో విచారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ వసంతకుమార్ పాల్గొన్నారు.




# శివ భక్తేంద్ర స్వామి 30వ ఆరాధన ఉత్సవాలు

ఖాజీపేట, నవంబర్ 22, ప్రభాతవార్త:



భక్తులకు కొంగు బంగారమై వెలుగొందుతున్న శ్రీ శివ భక్తేంద్రస్వామి వారి 30వ వార్శికోత్సవ ఆరాధన మహోత్సవం నవంబర్ 24వ తేది ఆదివారం జరుగుతుందని ఆలయ కమిటీ కార్యవర్గ సంఘం తెలియజేసింది. ఖాజీపేట పీడబ్ల్యూడి బంగ్లా వద్ద స్వయంభూగా వెలసి భక్తుల కోర్కెలను తీర్చుతున్న శివ భక్తి స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం నవంబర్ 24వ తేదిన వార్శికోత్సవం జరుగుతుందని ఇక్కడి ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు వస్తారని, ఆదివారం ఉదయం 6:30నుండి శివ గాయత్రి స్వామి ఆధ్వర్యంలో గణపతి పూజ, అఖండ దీపారాధన, గోపూజ, పుణ్యాహవాచనం, విశేష పంచామృత ద్రవ్యాలతో అభిషేకం, అర్చన, ధూప దీపమహా నైవేద్యం, మహా మంగళహారతి, లక్ష్మి గణపతి, అయ్యప్ప స్వామి, అభయ ఆంజనేయ స్వామి వారికి పూజా కార్యక్రమాలు జరుగుతాయని, తరువాత శివ భక్తేంద్ర స్వామి వారికి పూజలు నిర్వహిస్తారని అన్నారు. 9గంటల నుండి గురువు అశోక్ విశ్వనాథపురం బృందం వారిచే కోలాటం ఉంటుందని, అలాగే శివ భక్తేంద్ర స్వామి వారికి భక్తాదులు పాలాభిషేకం చేస్తారని, ఇటివలే శ్రీ శివ భక్తేంద్ర స్వామి జీవిత చరిత్రను రాసిన అచార్య మూల మల్లికార్జున రెడ్డి గారిచే అధ్యాత్మిక ప్రసంగం ఉంటుందని, తరువాత అన్నదాన కార్యక్రమం జరుగుతుందని కనుక భక్తాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి పూజా కార్యక్రమాలను తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కార్యవర్గం వారు తెలియజేశారు.

# సచివాలయాలు, పాఠశాలల ఆకస్మితిక తనిఖీ



అట్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కమలకూరు, మాడపూర్, ముత్తుకూరు సచివాలయాలను శుక్రవారం ఎంపీడీవో భాస్కర్ బాబు ఆకస్మితిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది హాజరు పట్టికను రికార్డులను పరిశీలించారు. అలాగే కమలకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, వరదరాజు పల్లి ప్రాథమికోన్నతపాఠశాల లను సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, కిచెన్, గార్డెన్ పరిశీలించి మధ్యాహ్న భోజనం ను స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా వేములూరు గ్రామంలో నిర్మిస్తున్న నూతన సిసి రోడ్ల నాణ్యతను పరిశీలించి సిసి రోడ్లు నాణ్యతగా నిర్మిస్తే 50 సంవత్సరాలపాటు మన్నికగా ఉండేలా నిర్మించాలని కాంట్రాక్టర్లు ఆదేశించారు.

# బీచ్ వాలీబాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



బ్రహ్మంగారిమఠం, నవంబర్ 22 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో కమలాపురం మండలం పెద్ద చెప్పలి నందు నిర్వహిస్తున్న బీచ్ వాలీబాల్ పోటీలలో శ్రీ గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాల నందు 9వ తరగతి చదువుతున్న సి. జెస్సీ అనే విద్యార్థిని, బాపట్లలో జరిగే రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్. నిర్మలాదేవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడల్లో రాణించడానికి ఎస్.ఎ.,పిఈ. పి.పుష్పలత ప్రోత్సాహముతో గతంలో కూడా తమ పాఠశాల విద్యార్థినులు వివిధ రకాల క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. బాలికలు ఇప్పటినుండే చదువు క్రమశిక్షణతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎప్పటికప్పుడు మోటివేషన్ చేస్తూ ధైర్యాన్ని నింపుతున్న బాలికల పాఠశాల సీనియర్ తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డి ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. తమ పాఠశాల నుండి ప్రతి ఏడాది ఏదో ఒక క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.

# 50,000 విలువగల శఠగోపం వితరణ



లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని విశ్వభారతి హైస్కూల్ సమీపంలో వెలసిన సర్వమంగళ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయానికి లాయర్ ఎం.ఎల్. రామచంద్రారెడ్డి, గిరిజ దంపతులు, వారి కుమారుడు ఎం.ఎల్.చైతన్య రెడ్డి 50,000 విలువగల శఠగోపంను ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మద్ధి శ్రీహరి స్వామి, ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్ రెడ్డి, భూదేవమ్మలకు శుక్రవారం అందజేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరి స్వామి సర్వమంగళ దేవి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్ రెడ్డి, భుదేవమ్మలు మాట్లాడుతూ ఇలాగే మరి ఎంతోమంది దాతలు సహకరించి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మంత్రులను కలసిన రాష్ట్ర మైనార్టీ నాయకులు

మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :



మంత్రులను కలిసిన ఎస్ఎ.మస్తాన్

రాష్ట్ర మంత్రులు ఫారూఖ్, కొల్లు రవీంద్ర, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడులను రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్ కలిశారు. శుక్రవారం విజయవాడలో అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా ఆయన మంత్రులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనార్టీలకు సంబంధించి, వివిద అభివృద్ధి పనులకు సంబంధించి వారికి వివరించారు. అనంతరం హిందూపురం ఎమ్మెల్యే బాలక్రిష్ణను మర్యాదపూర్వకంగా ఎస్ఎ.మస్తాన్ కలిశారు. టిడిపి సభ్యత్వ నమోదు గురించి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సూచనల మేరకు నియోజకవర్గంలో విస్తృతంగా చేపడుతున్నట్లు వారి దృష్టికి తెచ్చారు.

# మాజీ ఎమ్మెల్యే జయరాములుకు డాక్టరేట్ ప్రధానం

బద్వేలు, నవంబర్ 22( ప్రభాతవార్త) :

సమాజంలో అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొని గుర్తింపు పొందిన మాజీ ఎమ్మెల్యే జయరాములుకు ఢిల్లీ వేదికగా డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ నెల 20వ తేదిన ఢిల్లిలో జరిగిన వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటక్షన్ కమిషన్ వారి ఆధ్వర్యంలో బద్వేలు నియోజకవర్గం కాశినాయన మండలం యరసాల గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే జయరాములుకు డాక్టరేట్ ప్రధానం చేశారు. మొదటి నుంచి విద్యాబోధనల పట్ల ప్రత్యేక శ్రద్ధచూపి ఉన్నత శిఖరాలకు చేరుకుని మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. కమిషనర్‌గా ఎన్నో సేవలందించి ప్రజల మన్ననలు పొందారు. అలాగే ప్రజాసేవలోకి అడుగుపెట్టి ఎమ్మెల్యేగా ఎన్నికై 5 సంవత్సరాలు బద్వేలు ప్రాంత ప్రజలకు సేవలందించి గుర్తింపు పొందారు. హుద్‌హుద్ తుఫాన్, తిత్లీ తుఫాన్ వచ్చిన పుడు మానవత్వాన్ని చాటి 3.5 లక్షలవిరాళాలతో పాటు 6.5 లక్షల రూపా యలతో మహిళల జీవనోపాధికై మెటిరియల్‌ను కేరళకు పంపినందులకు గాను ఆయన సేవలను గుర్తించి వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటక్షన్ కమి షన్ టిబెటెన్ మహిళా



మాతృత్వం ఒకవరం

# దత్తత అందుకు మరో మార్గం




చిన్నమండెం నవంబర్ 22 ప్రభాతవార్త :

బాలబాలికల సంరక్షణలో భాగంగా అన్నమయ్య జిల్లా శిశుగృహ ప్రత్యేక దత్తతవిభాగం వారు శుక్రవారం మండలంలోని మండల సమాఖ్య మీటింగ్ నందు పాల్గొని అంతర్జాతీయ దత్తత మాసోస్తవ అవగాహన కార్యక్రమం లో బాగంగ పక్రియ గురించి వివరించారు. దత్తత కొరకు కావలసిన పత్రాలు అంతేకాకుండా బాలలను దత్తత తీసుకొనే తల్లిదండ్రులు ప్రభుత్వం సూచించిన నిబంధనలు పాటించాలని మరియు అక్రమంగా దత్తత ఇవ్వడం,తీసుకోవడం చట్టరీత్య నేరం ఆలా చేసిన వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని శిశుగృహ మేనేజర్ సుప్రియ, శిశు గృహ సోషల్ వర్కర్ గాయత్రి లు తెలిపారు. దత్తత యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా ఎవరైతే పిల్లలు లేని తల్లి దద్రులు వుంటారో వారికి ప్రేమను పంచే కుటుంబాన్ని ఏర్పాటు చేయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం. పిల్లలకు ఎటువంటి సమస్యలు వున్నా 1098టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చు .వారి యొక్క వివరాలు గోప్యంగా వుంచబడుతాయని తలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియం రెడ్డెమ్మ, సిసి లు,వీ ఒ అధ్యక్షులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భూమిని కాజేయాలని యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి



గాలివీడు, నవంబర్ 22(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని గాలివీడు గ్రామం సంబంధించి సర్వే నెంబర్లు 477, 475లలో హసనాపురం ఖాదర్‌వల్లి మిఠాయిగిరి నన్నేసాబ్, హసనాపురం ఖైరూన్‌బీ, హసనాపురం జవుల్లఅ, షేక్ అఖిలభాను, షేక్ నసీబ్‌జాన్, షేక్ అమిద, షేక్ శంషాద్ అనుభవదారులు పూర్వీకుల నుంచి ప్రభుత్వ భూమి ఇచ్చి ఉన్నారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నారు. అయితే మాకు సంబంధం లేని వ్యక్తి సదరు ఇదే గ్రామానికి చెందిన జిలానీబాషా వీరి కుటుంబసభ్యులు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి దౌర్జన్యాలు చేస్తూ మా ఎనిమిది మందికి అనేక ఇబ్బందులు పెడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం బాధితులు తహసీల్దార్ భాగ్యలతకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు 80 సంవత్సరాలుగా సర్వే నెంబర్లు 477, 475లలో సాగు చేసుకుంటున్నామని భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయన్నారు. ఈ సమస్యపై జిల్లా ఉన్నతాధికారులకు ఆ ముగ్గురికి మేము సాగు చేసుకుంటున్న భూమిలో ఎటువంటి హక్కులు లేవని ఫిర్యాదు కూడా చేశామన్నారు. నాడు రెవెన్యూ శాఖ అధికారులపై సర్వే నెంబర్లలో వారికి ఆ భూమే లేదని లేఖ రూపంలో పంపారు. తప్పుడు ఎంజాయ్‌మెంట్ పొంది మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. రికార్డులను పరిశీలన చేసి భూకబ్జాకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారి నుండి మాకు ప్రాణరక్షణ కల్పించి న్యాయం చేయాలని తహసీల్దార్‌కు విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, బాధితులు ఉన్నారు.

# పెరటి తోటల పెంపకం వల్ల పోషకాహారం



మైదుకూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:

మండలంలోని ఒనిపెంట మహాత్మ జ్యోతి బాపూలే బిసి వెల్ఫేర్ పాఠశాల నందు కెవికె సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి ఎమ్.బాలకృష్ణ, డాక్టర్ బి ఎస్ కాంతి శ్రీ,పెరటి తోటల అవశ్యకత నిర్వహణపై విద్యార్థినిలకు, బోధన బోధనేతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల దేవి, సిబ్బంది పాల్గొన్నారు. కెవికె అధిపతి బాలకృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో పోషకాహార తోటలు పెంచినట్లయితే విద్యార్థినిలకు పోషకాహారం అందుబాటులోకి వచ్చినట్లేనని చెప్పారు. పురుగుమందులు,శిలీంద్రనాశకాలు వాడకుండా రసాయన ఎరువుల స్థానే పకృతి సంపద ఎరువులు వాడితే వారికి సగం ఆరోగ్య సమస్యలను తగ్గించినట్లేనని అన్నారు.అలాగే డాక్టర్ కాంతి శ్రీ, మాట్లాడుతూ పోషకాహార తోటలు నమూనా ప్రకారం పెంచితే అధిక దిగుబడులు పొందవచ్చని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపల్ నిర్మలా దేవి, విద్యార్థులను బృందాలుగా విభజించి తోటలు చేయిస్తామని ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కెవికె వారు పోషక తోటల విత్తనాల కిట్ అందించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన భద్రావతి భావన్నారాయణ స్వామి ఉత్సవాలు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 22, ప్రభాతవార్త :

పద్మశాలీయుల కుల దైవం భద్రావతి దేవి సమేత భావన్నారాయణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంకురార్పణ తో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక శ్రీరామ నగర్ లోని, రామేశ్వరం లోని ఆలయాలలో శుక్రవారం అంకురార్పణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా రామేశ్వరంలో చీరె సారె కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయాల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# దేవస్థాన కమిటిల్లో బ్రాహ్మణుల నియామకంపై హర్షం



వేంపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త ః

దేవస్థానం కమిటిలలో బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తానని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అమలు చేస్తుండడంపై జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బ్రాహ్మణులపై తెదేపాకు ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలిసిందన్నారు.